కథ

# ఓడిందెవరు?

స్కైబాబ

పొద్దు గూకింది. ఆకాశమంత మబ్బులు పట్టి ఉంది. చుక్కలు మచ్చుకైన కనిపిస్తలెవ్. ఊరిని రెండు ముక్కలు చేస్కుంట రోడ్డు పోతున్నది. రోడ్డుకు రెండు పక్కల రెండు చాయ్ హోటల్లు, నాలుగు కిరాణం దుక్నాలున్నయ్. జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరమున్న ఆ తెలంగాణ పల్లె కొన్నేళ్లసంది పొద్దు గూకితె మందు మత్తుల జోగుతున్నది. పనులు దొరకనోళ్లు... కూలికి పోనోల్లు పొయినోల్లు... రిక్షా తొక్కి- సెంట్రింగ్ పనికెల్లి-య బస్తాలు మోసి- పొలం పనులకెల్లి అలిసిపొయినోల్లంతా క్వార్టరు చీప్‌లిక్కర్ కొట్టందే నిద్రపట్టదన్నట్లు ఫీలయ్యే రోజులొచ్చినయ్. పదారేల్ల పోరగాల్లకు గుడ మందు కొట్టడం ఫ్యాషనైపోయింది.



అయాల ఊర్లె ఎక్కడికక్కడ జనాలు గుంపులు గుంపులున్నరు. ఎక్కడ చూసినా మాద్గుల అంబేద్కర్ ఎట్ల ఓడిపోయిండనే చర్చే నడుస్తున్నది. నర్సింహారెడ్డి ఇంటికాడ షానా సంబరంగుంది. వస్తోల్లు పోతోల్లతోని గడ్‌బడ్ గడ్‌బడ్‌గుంది.

అవన్ని సూస్కుంట రోడ్డు మీద నడుస్తుండు జాని. అప్పటికె ఫుల్లుగ తాగి నోల్లు ఆడాడ ఒర్లుతున్నరు. ఎదురుపడుతున్న షానామంది జానిని సూడంగనె తప్పుకుంటున్నరు. జానికి గూడ ఇబ్బందిగున్నది. మొఖం దించుకొని దబదబ నడుస్తున్నడు. హోటల్‌కాడ నరేందర్ నిలబడి పిలవనె పిల్చిండు.

'జాని! యాదయ్య ఇంటికేనా? నేన్ గుడ వస్త. చాయ్ తాగి పోదాం దా' అన్నడు.

హోటల్ దిక్కు నడిషిండు జాని. జానిగ్గూడ చాయ్ చెప్పిండు నరేందర్. హోటల్‌కాడ బయట కొందరు చాయ్‌లు తాగుతున్నరుగని లోపలి అర్రల షానా మంది మందు కొడ్తున్నరు. జాని కనబడంగనె సాటుకు పోతున్నరు. జాని రోడ్డుకై మల్లిండు. నగేష్ చాయ్ తెచ్చిచ్చిండు' ఇగొ అన్న!' అనుకుంట. చాయ్ తీస్కున్నడు జాని.

'నాకైతె మన అంబేద కర్ ఎట్ల ఓడిపొయిండో సమజైతలె. ఎంత నమ్మకంగ పన్జేసినం. గిట్లయితదనుకోలె... అయ్‌నా, 11 వార్డులు గెల్సి, సర్పంచ్ ఓడిపోవడం ఏంది భై?! అస్సలు సమజైతలె... ప్చ్!' అన్నడు నరేందర్ మొఖమంత ఎట్లనో పెట్టి.

జాని ఏం మాట్లాడలె. ఎలక్షన్ రిజల్టు వచ్చి రెండు గంటలు దాటినా మాద్గుల అంబేద్కర్ ఓడిపోయిన షాక్‌ల నుంచి ఇంకా బైటికి రాలేకపోతున్నడు జాని. ఇన్నాళ్లు పడ్డ కష్టమంత ఒట్టిదయ్యేసరికి షానా దల్గుగ ఉంది.

అంతల ఎదురంగ కాంగ్రెస్ జండా కాడ రామకోటిని తప్పిచ్చుకొని మాదిగ లింగయ్య ఉర్కుతుండేసరికి అటు సూపు పడ్డది. సుట్టుపక్కలున్నోల్లల్ల కొంతమంది ముసిముసిగ నవ్వుతున్నరు. లింగయ్య తప్పిచ్చుకొని ఉరికేసరికి రామకోటి మల్ల తూలుకుంట జెండా దిమ్మె ఎక్కిండు. జెండా కర్ర పట్టుకొని దాని సుట్టు తిరుక్కుంట ఎప్పటిలెక్కనె-

'అరి మాదిగ లింగా! తప్పిచ్కపోతావ్‌రా... అరె మాఁవాఁ... నువ్వు కాంగ్రెసు పార్టోనివి కావారా...? మెయ్యి కాంగ్రెస్సే.. నువ్వు కాంగ్రెస్సే. ఇయాల గా తెలంగానోల్లతోని తిర్గబట్టినవ్‌గని...! ఐన ఏమైందిరా... మీరు నిలబెట్టిన మాలోడు గెల్సినాడ్రా...!? ఎట్ల గెలుస్తడు... నర్సిమ్మారెడ్డిని ఓడిచ్చి గెలుస్తార్రా... నర్సిమ్మారెడ్డి మంచోడని నేన్చెప్ప... గని కాంగ్రెస్సోడు... మొదటిసంది కాంగ్రెస్సే... ఆయన్ను కాదని మీవోడు గెలుస్తడా... పొయినసారే తెలుగుదేశపోడు గెలిషె. గొల్లసైదులు సర్పంచాయె... మల్ల ఈసారి మాలోన్ని నిలబెడ్తిరి... ఓడిపోతిరి.... నేనొక్కతీర్గ శెప్పిన... ఒద్దురారి... మీరు గెలవర్రా... నర్సిమ్మారెడ్డితోని యాడ పెట్టుకుంటర్రా అని శెప్తి...

ఇన్నార్రా... నర్సిమ్మారెడ్డే గెల్సిండు... నాకు మందు పోపిచ్చిండు... యే మాటకా మాట... మందు పోపిచ్చిండని నేనేం ఆయన మంచోడంటన. నేనున్నదున్నట్టు మాట్లాడ్తరా... గొల్లసైదులుకన్న ముందు ఆయ్‌నె సర్పంచు. ఫుల్లు సంపాయిచ్చిండు... ఎహె... అందర్కెర్కే... ఇల్లు గట్టుకుండు- పొలం గొన్నడు- శెల్క గొన్నడు- ట్రాక్టర్

గొన్నడు. గొల్లసైదులేం తక్వ దిన్నడా... ఆడూ బాగనె సంపాయిచ్చిండు... నాలుగు రూములేషిండు...'

అందరు ఎవరి ముచ్చట్లల్ల ఆళ్లున్నరు. రామకోటి మాత్రం అట్ల రామకోటి రాస్తనె ఉన్నడు.

'పోదాం పా!' అన్నడు జాని.

'అరె తమ్మి! పైసలు ఐటెంకిస్త' అని నరేందర్ కదిలిండు.

ఇద్దరు కల్శి యాదయ్య ఇంటిదిక్కు కదిలిన్రు. రోడ్డుకి అటుపక్క అంబేద్కర్ సందు. దాని ఎదురుకి రాంగనె అటు దిక్కు చూసిండు జాని. సందుల అంబేద్కర్ ఇంటి ముందల ఆళ్ల అమ్మ ఎవలనో సాపిస్తున్నది. కొడుక్కి ఓట్లెయ్యలేదని అనుమానమొచ్చి నోళ్ల మీదల్లా మన్నెత్తి పోస్తున్నదని ఇందాకనె ఆ బజార్ల ఉండే రమేష్ చెప్పిండు. అంబేద్కర్ ఎంత చెప్పినా వింటలేదంట. లాబం లేదని యాదయ్యింటికొచ్చేషిండంట అంబేద్కర్.

యాదయ్య ఇంటి సందుకాడ రోడ్డు మీద



గౌండ్లోల్ల రవి, చెవుల సైదులు, మేడిశెట్టి వెంకన్న నిలబడివున్నరు. వీళ్లిద్దరు దగ్గర్కి పోంగనె 'ఏందా మల్లమ్మ అరుస్తనె ఉందా?' అన్నడు సాకలోల్ల సైదులు. 'ఆ... కడుపు మండుతుంటె అరవకేం జేస్తది... మనకె తిక్క లేస్తుంటె ఆమెకెట్లుండాలె...' అన్నడు నరేందర్.

ఐదుగురు కలిసి గల్లిలకు మల్లిన్రు.

యాదయ్య ఇంటికా అప్పట్కె అందరు జమ గూడిన్రు.

'ఏంది, ఇంతసేపు జేస్తిరి?' అరిషినట్టె అడిగిండు గొల్లోల్ల బిక్షం.

అంబేద్కర్‌ను నిలబెట్టడంల నా బలవంతమె ఎక్కువుండె. అంబేద్కర్‌కు మంచి పేరున్నది. డిగ్రీ చదివిండు. మాలోల్ల నుంచి ఊర్ల ఇంతదాన్క ఒక్కరన్న సర్పంచు కాలేదు అన్నదాంతోని మనమంత ఇట్ల అనుకున్నం. అందరం కష్టపడ్డం. నాకైతె ఎవరిమీద అనుమానం లేదు. కని ఓడిపోయ్నం. తొమ్మిదోట్లే కదా అని బాదేస్తది. కని అవతలి మనిషి ఏడెనిమిది లక్షలు ఖర్చు పెట్టిండని చెప్తున్నరు.

'ఏహె... వస్తనె ఉన్నం పారా' అనుకుంట బిక్షాన్ని లోపలికి నూక్కుంట పోయిండు రవి.

లోపల మందల్రల సాపలేషిన్రు. సుట్టు గోడకానుకొని అందరు కూసొనున్నరు. పెర్కోల్ల శ్రీను మాట్లాడుతున్నట్లుంది. వీళ్లను సూసి ఆగిండు. జాని అంబేద్కర్ కోసం ఎతికిండు. కుడిపక్క గోడకు ఆనుకొని కూసొనుండు. మొఖం పరేషాన్‌గుంది. యాదయ్య వీళ్లదిక్కు సూస్కుంట 'గిటు కూసోరి' అన్నడు. వీళ్లు పోయ్ అటు కూసున్నరు.

శ్రీను మల్ల షురు జేసిండు- 'అందరం షానా కష్టపడ్డం. ఇందుల ఎవర్ని అంటాన్కి లేదు. కొద్దిల ఓడిపోయినం. 9 ఓట్లతోని ఓడిపోవడం సూస్తెనె తెలుస్తుంది. మన తప్పేం లేదని. కని అట్లయినా ఎట్ల ఓడిపోయినం అన్నదె సమజైతలె. సర్పంచ్ గెలవకున్నా 14 వార్డుమెంబర్లల్ల 11 మెంబర్లు మన పార్టీవాళ్లు, మన పొత్తు పార్టీలోల్లె గెలవడం నమైంది. ఉప సర్పంచి మనకె వస్తది. ఇగ అంబేద్కర్ పరేషాన్ కాకుండ సూస్కోవాలె. మనందరం బలవంతం చేస్తెనె ఆయన నిలబడ్డడు. అందరం తలా కొంత ఏసుకున్నదె కాకుండ అంబేద్కర్ షానా అప్పే జేసిండు. దాని గురించి గుడ మనం ఆలోచించాలె..' శ్రీను ముగించిండు.

'ఏహె... అసలు మన పెర్కోల్ల రామచంద్రు ఇంట్ల ఓట్లు మనకు పడితె అయ్ పోయేది, అయ్ మనకు పడలె...' అన్నడు మద్యల్నుంచి గొల్లోల్ల ఎంకటయ్య.

అంత ఓపెన్‌గ అట్లన్నడేందా అని అటు చూసిండు జాని. కొద్దిగ తాగి ఉన్నడు మనిషి. పెర్కోల్ల రామచంద్రు కొడుకు దిగ్గున లేషిండు-

'ఏంద్రా... మన ఇంట్ల పడలేదంటవేంద్రా... నువ్ సూషినావ్రా... అసలు నీ ఇంట్ల పడ్డయో పడలేదో లెక్కెయ్యి' అనుకుంట ఎంకటయ్య మీదికి ఉరికిండు. అందరు రామచంద్రు కొడుకును ఆగబట్టిన్రు. కొద్దిసేపు గోలగోలయ్యింది. యాదయ్య ఇద్దర్ని షెడామడా తిట్టి ఎంకటయ్యను మరిన్ని మాటలని అందర్ని కూకోబెట్టిండు.

ఇంకో ఇద్దరు మాట్లాడినంక తెలంగాణ పార్టీ లీడరు మోహన్‌రావు మాట్లాడిండు-

'...అంబేద్కర్‌ను నిలబెట్టడంల నా బలవంతమె ఎక్కువుండె. అంబేద్కర్‌కు మంచి పేరున్నది. డిగ్రీ చదివిండు. మాలోల్ల నుంచి ఊర్ల ఇంతదాన్క ఒక్కరన్న సర్పంచు కాలేదు అన్నదాంతోని మనమంత ఇట్ల అనుకున్నం. అందరం కష్టపడ్డం. నాకైతె ఎవరిమీద అనుమానం లేదు. కని ఓడిపోయ్నం. తొమ్మిదోట్లే కదా అని బాదేస్తది. కని అవతలి మనిషి ఏడెనిమిది లక్షలు ఖర్చు పెట్టిండని చెప్తున్నరు. మరి మన మంచితనం సూడమంటె, ఊరిని అభివృద్ధి చేస్తమంటె అందరికందరు ఇంటరా? పైసలు, మందు ముఖ్యమైపొయ్‌నయ్. తప్పనికాడ కొద్దో గొప్పో పైసలిస్తిమి. మందు పోయించేకాడ మందు పోయిస్తిమి. అవతలోల్లలెక్క ఎంతంటె అంత మన శాతకాదని

ముందే అనుకున్నదే. ఐనా మనం గెలుస్తమని నమ్మకముండె. సరె, ఓడిపొయ్నం. అట్లని మనల్ని మనం తక్కువ జేస్కొని ఎవరు మాట్లాడొద్దు. ఎవరి మీదన్న అనుమానమున్నా ఇప్పుడు చేసేదేం లేదు కాబట్టి అనవసరంగ కొట్లాట పెట్టుకోవొద్దు. ఎవరు బాద పడొద్దు. అంబేద్కర్ చేసిన అప్పుల గురించి మల్ల మనం కూసున్నప్పుడు ఆలోచిద్దాం. అంబేద్కర్ను పరేషాన్ కానిచ్చేది లేదు. మల్ల ఎప్పటిలెక్కనె మనం పన్చేద్దాం' అన్నడు.

'మనం ఎట్ల ఓడిపొయ్నమో చెప్పకపోతివి?' అన్నడు మూలన కూసున్న పెద నర్సయ్య. 'నాకు మాత్రం తెలుస్తాదె? నాగ్గూడ ఎట్ల సోంచాయించినా సమజైతలె. ఎట్ల జూసినా మన పార్టీ ఓట్లు మనకు పడ్డా 40, 50 ఓట్ల మెజార్టీ రావాలె. ఆ కుంట కాడి మాదిగిండ్లల్ల 18 ఓట్లుంటె వాళ్లు 20 వేలడిగ్రి. అప్పట్కి 10 వేలిస్తమని చెప్పినం. వాళ్ల వినలె. మనకు మాటన్న చెప్పకుంటనె పొయ్యి నర్సిమ్మారెడ్డి కాడ 18 వేలు తెచ్చుకున్నరంట... ఎంత సమ్జాయించినా నర్సిమ్మారెడ్డికి మాటిచ్చినం అనబట్టిండు ఆ ఎల్లయ్య. మిగతా నలబై ఏడు మాదిగోల్ల ఓట్లు ఒక్కటి అటు ఇటు కాకుంట మనకే పడ్డయ్...' చెప్పిండు మోహన్రావు.

అందరు పెదనర్సయ్య దిక్కు చూసిన్రు. దుప్పటి ఒంటినిండ కప్పుకుంట తలకాయ ఊపిండు పెదనర్సయ్య.

'నువ్వేమనుకుంటున్నవో చెప్పరాదె... ఎట్ల ఓడిపొయ్నమో మనం?' అన్నడు నరేందర్. 'నాకు అర్తం కాకనేరా అడిగింది. తప్పకుంట గెలుస్తమనే అందరంటిరి. మరియ్యాల ఓడిపోతిమి. ఎందుకోడిపొయ్నమో ఎవరన్న ఏమన్న మర్మం జెప్తరేమోననే సూస్తున్న' అన్నడు పెదనర్సయ్య.

ఇంటెన్క దాల్చ మరుగుతున్న కమ్మని వాసన గొడ్తున్నది. వంటలకాడ వంటలు చేసే షబ్బీర్ మాట వినబడ్తున్నది.

అందరు అంబేద్కర్ మాట్లాడాలని అడిగిన్రు. అంబేద్కర్ ఇంక తేరుకోలె. సుస్తుగున్నడు- 'నేను మాట్లాడేదేమున్నది. అందరు మాట్లాడిందే నాక్కూడ అనిపిస్తున్నది. కాకపోతె ఓడిపోతనని అస్సలు అనుకోలె. ఇయ్యాల పొద్దట్సంది గూడ అందరు నువ్ గెలుస్తవ్ కొడకా అని ముసలోల్లు గూడ అన్నరు. (అంబేద్కర్ గొంతు కొద్దిగ జీరబోయింది.) కౌంటింగ్ ఐతున్నప్పుడు గుడ ఆఖరి రౌండ్ దాక కొద్దిల్నన్న బయటపడ్తననె భరోసా ఉండె. 14 వార్డుల్ల 11 వార్డులు మనోల్లు గెలిషి నేను ఓడిపోవడం ఏందో నాకైతె సయిస్తలేదు. మాలోల్లల్ల మన మాట వినని ఆ చంద్రయ్య ఇంట్ల తప్ప కతిమా ఓట్లన్ని పడ్డయ్. కుంట కింది మాదిగోల్లయ్ తప్ప కతిమ మాదిగోల్లయన్ని పడ్డ



**బయట కిరణ్ మోటర్బైక్ చప్పుడు వినిపించింది. రమ ఆతురతతో దబదబ పోయి తలుపులు తెరిచింది. అలసి పోయిన వాడిపోయిన కిరణ్ మెల్లెగా నడుస్తూ లోపలికి వచ్చాడు. అతని కండ్లు అలసట నిద్రతో వాలిపోతున్నాయి. మనిషి సోలుతున్నాడు. మాట్లాడే స్థితిలో లేడు. పడక గది వైపు నడిచాడు.**

య్. ఎటొచ్చి సూదరిండ్లల్లనె తేడా ఒచ్చింది. అంటె 7,8,9 వార్డుల్లనె మనకు కొద్దిగ తేడా ఒచ్చింది. రెడ్డోల్ల ఇండ్లల్ల మనకొస్తయనుకున్న ఆ నాలుగిండ్ల ఓట్లు పడ్డయో లేదో తెలుస్తలేదు. ఆ నాలుగిండ్లతో పాటు ఇంకొన్ని సూదరిండ్లు ఉన్నయ్ ఆ వార్డుల..." చెప్పుకుపోతున్నడు అంబేద్కర్.

ఊర్లె గొల్లోల్లు, పెర్కోల్లు ఎక్కువ. మిగిలిన సూదరోల్లల్ల తలా ఐదు పది ఇండ్లదాక సాకలోల్లు, గౌండ్లోల్లు, ముతరాసోల్లు, మంగలోల్లు, అంసలోల్లు, కంసాలోల్లు ఉన్నరు. ముస్లింల ఇళ్లో ఆరు, వెలమోళ్లవి నాలుగు, రెడ్డోళ్లిండ్లు పద్దాక ఉంటయ్...

బైట పుల్లయ్య వచ్చి మాటిమాటికి ఏదో ఒకటి గట్టిగ అరుస్తుండు. మందు పుల్లయ్యింది. ఎవరో ఒకరు పొయ్ గట్టిగ మందలించి ఎల్లగొడ్తున్నరు. నాలుగడుగులేస్తుండు, కొద్దిసేపట్కె మల్ల ఒస్తుండు...

ఆఖరికి అందరు లేషి తలా ఇంత అన్నం తిన్నరు. ఎల్లోస్తమని చెప్పుకొని బయటపడ్డరు. జాని, మాలోల్ల మల్లేశం, నరేందర్ కలిసి రోడ్డు మీదికొచ్చిన్రు.

టైం తొమ్మిదయింది. రోడ్డంత సూమ్సామై పోయిందప్పుడె, అక్కడక్కడ కుక్కలు మొరుగుతున్నయ్. అంబేద్కర్ వాళ్లమ్మ ఏడుస్తున్న సప్పుడు ఇనొస్తున్నది ఆళ్ల గల్లీల్నుంచి. హోటల్ కాడ ఒక గుంపు మాట్లాడుకుంట నిలబడ్డది. ఈశ్వరమ్మ ఇంటి ముందల లచ్చయ్య తాగి వర్లుతున్నడు.

రోడ్డుకి ఆ పక్క నుంచి ఒకాయన తలుకుంట పోతున్నడు. కిరాణం దుకానం అరుగుమీద నలుగురు పోరగాల్లు మాట్లాడుకుంట కూసోనున్నరు.

వీళ్ల ముగ్గురు మాట్లాడుకుంట తెలంగాణ పార్టీ దిమ్మె కాడికొచ్చిన్రు.

రోడ్డుకి అటుపక్క కాంగ్రెస్ దిమ్మె. రామకోటి ఇంకా ఆ దిమ్మెసుట్టు తిరుగుతనె ఉన్నడు!

పరేశానైండు జాని- 'ఈన ఇంకా అట్లనె తిరుగుతున్నడేంది? అలిసిపోడా? అన్నంగిన్నం వద్దా?' అన్నడు.

'వో... ఆయన ఇప్పుడేడ పోతడు. తెల్లారగట్ల మూడో నాలుగో ఐతది' అన్నడు మల్లేశం.

'... నర్సిమ్మారెడ్డి ఎందుకు గెల్షిండు... ఎందుకు గెల్షిండు... కాంగిరెస్సు పార్టే... నా పార్టే... గెలుస్తదు... కాంగ్రెస్సు పార్టీ గెల్వదా...?' తనలో తనె చెప్పుకుంటున్నడు రామకోటి...

వీళ్ల ముగ్గుర్ని చూసి హోటల్ ముందున్న గుంపు చెదిరిపోయింది. హోటల్ ముందు ఆగిన్రు వీళ్లు. హోటల్ మూస్తున్నడు నగేష్.

'ఏం నగేషా! ఇవాళ ఫుల్లు గిరాకా? మందు మిగిలిందా? ఐపోయిందా?' అడిగిండు నరేందర్.

'పొద్దట్సంది నాలుగుసార్లు పొయ్ తెచ్చిన్నన్న. అయ్నా సరిపోలె' అన్నడు నగేష్ ఖుషాలుగ.

'గల్ల నింపినవన్నమాట' అన్నడు మల్లేశం.

'ఏందో లేన్న... మొన్ననే పందిరి కప్పిస్తి...'

'ఎల్దామా?' అన్నడు నరేందర్.

అంతల రామకోటి మాటలు ఊటగైనయ్- జానికి పానా ఇంట్రస్టుగుంది. అటే ఇంటున్నడు.

'...అంబేద్కర్ ఎందుకోడ్పోయిండురా... ఎందుకోడిపోయిండూ...'

ఏం చెప్తడా అన్న ఆశ్చర్యంతోని ఆగిపొయిన్రు వీళ్లు...

'... ఆ పిలగాడు ఎందుకు ఓడిపోయిండూ... నేన్ శెప్తరా... నేన్ శెప్త...'

కాలు జారింది రామకోటిది... కింద ధోమ్మన పడ్డడు. వెంటనె లేసుకుంట-

'ఏయ్! ఎవ్వర్రా అది... నేన్ శెప్త అన్నగ... నేనెన్నరా... నా చెవుల్లోని నేనిన్న... ఏవన్నరా రెడ్డోల్లిండ్లల్ల... సూదరిండ్లల్ల... ఏవన్నరో నీకు తెల్సా... 'పొద్దున్లేస్తే మాలోని మొఖం చూస్తమా...?!' 'పొద్దున్నె మాలోన్ని మందలిస్తాంరా?' అన్నరు... నేనిన్న...' మాట్లాడతనె ఉన్నడు రామకోటి. షాకై అట్లనె నిలబడిపొయిన్రు ముగ్గురూ...!

ఆకాశంల మబ్బులు తేలిపోబట్టినయ్... చుక్కలు తేటగ కనబడబట్టినయ్...!

●